# న్యాయమా! వర్ధిల్లు!!

చావా. రామకోటి

"శిల్పా డార్లింగ్ ఐలవ్ యు"

"ఐ టూ డియర్"

"శిల్పా! మనం త్వరగా పెండ్లి చేసుకుందాం. నేను ఈ రోజే మీ నాన్నగారితో మాట్లాడుతాను"

"వద్దు కళ్యాణ్ తొందరపడవద్దు ఇప్పటికే నాన్న నన్ను కొంచం అనుమానిస్తున్నాడు. ఈ సంగతి తెలిస్తే ఇక మనం ఇలా కలుసుకోవటం కూడా వీలులేకుండా ఆంక్షలు విధించబడితాయి"

"అదికాదు శిల్పా నన్నర్థం చేసుకో. మగ వాడిని-నాకేం ఫర్వాలేదు కాని పెండ్లి కాకుండా మనం ఇలా కలవటం. కలిసి తిరగటం నీకు అంత మంచిది కాదు నలుగురూ నాలుగు రకాలుగా అనుకుంటారు"

"నాకు మాత్రం ఇలా తిరగటం సంతోషంగా వుందనుకుంటున్నావా?"

"మరిక అభ్యంతరం దేనికి? మా పెద్ద వాళ్లు వచ్చి మీ నాన్నతో మాట్లాడుతారు"

"ఏమో కళ్యాణ్ - నాకెందుకో భయంగా వుంది ఒకవేళ ఒప్పుకోడేమో నేనే నెమ్మదిగా తెలియచేసి నచ్చచెప్పుదామని"

"మొదట అడిగైతే చూడనీ ఒకవేళ ఒప్పుకోకపోతే ఆ పైన తరువాత కార్యక్రమం ఆలోచిందుదాం"

"అలాగే నీ ఇష్టం"

* * *

"నమస్తే"

"నమస్తే ఎవరు కావాలి మీకు?" సార్వభౌమారావు కంఠం గంభీరంగా ఉంది.

"నా పేరు రమణయ్య నేను కళ్యాణ్ తండ్రిని"

"కళ్యాణ్ ఎవరు?" మళ్ళీ రావుగారి ప్రశ్న.

"మీ అమ్మాయి శిల్ప క్లాసుమేటు"

"ఓహో ఏమిటి విషయం?"

"మాది ఇక్కడకు దగ్గర్లోనే ఉన్న గోకినేపల్లి గ్రామం నేను పది ఎకరాలకు ఆసామీని. నాకు కళ్యాణ్ ఒక్కడే కొడుకు మీ అమ్మాయి శిల్ప. మా అబ్బాయి కళ్యాణ్ కలసి చదువుకుంటున్నారు ప్రేమించుకున్నారు పెండ్లి చేసుకుందామనుకుంటున్నారు. తమరితో ఆ విషయంమాట్లాడదామని వచ్చాను"

"మీరు నా దగ్గరికి వచ్చేముందు నేనేమిటో తెలుసుకొనే వచ్చారా?"

"అంతా తెలుసుకునే వచ్చాను. మీరు పెద్ద పారిశ్రామికవేత్తలనీ. కోటీశ్వరులనీ. రాజకీయంగా ఎంతో పలుకుబడి ఉన్నవారనీ ముందే విన్నాను"

"అయినా మీరు ఈ విషయం నాతో మాట్లాడటానికి వచ్చారంటే. మీ ధైర్యానికి నాకు ఆశ్చర్యం వేస్తూంది"

"ఎందుకలా అంటున్నారు?"

"ఇంకెలా అనాలో తెలియక-లేకపోతే ఏమిటండీ? పిల్లలు తెలిసీ తెలియని వయసులో ఏదో చెబితే వాళ్లకు నచ్చజెప్పటం పోయి మీ తాహతును విస్మరించి నా దగ్గరకు రావటం అత్యంత విడ్డూరంగా ఉంది"

"అర్థం అయింది సార్వభౌమగారూ! నా వల్ల పొరపాటు జరిగింది నన్ను క్షమించండి"

"అదీ తెలివంటే. మాటను ఇంత సూక్ష్మంగా అర్థం చేసుకుని. నా పనిని తేలిగ్గా సానుకూలపరిచారు. మరిక సెలవు తీసుకుందామా?"

* * *

"నమస్కారం బావగారూ! మీకిష్టం లేని ఈ వివాహానికి వచ్చి ఆశీర్వదిస్తారని నేనూహించలేదు చాలా సంతోషం. ఆం అదేవిటి దంపతులను ఆశీర్వదించటానికి పోలీసులతో సహా వచ్చారు" రమణయ్య కొంచం కంగారుపడ్డాడు.

**కొత్తలో కళ్యాణ్ ప్రేమలో అనురాగంలో శిల్ప తన్ను తాను మర్చిపోయింది కొంతకాలం. కాని రోజులు గడుస్తున్నకొద్దీ ఆ వాతావరణంలో పూర్తిగా ఇమడలేక పోయింది. ఏదో వెలితిగా ఫీలవసాగింది శిల్ప.**

"ఆశీర్వదించటానికి కాదు- అరెస్టు చేయించటానికి వచ్చాను నేను వద్దన్నానని నా బిడ్డను ఎత్తుకొచ్చి బలవంతంగా పెండ్లి చేస్తారా? చూస్తాను మిమ్మల్నందర్నీ జైలుకు పంపందే నేను నిద్రపోను" ఆవేశంతో ఊగిపోతున్నాడు సార్వభౌమారావు

"అరెస్టు చేయించటం జైలుకు పంపటం మరీ అంత తేలిక పని అనుకోకండి రావుగారూ చట్టం మీ జేబులో చుట్టకాదు మీ ఇష్టం వచ్చినప్పుడు, ఎప్పుడంటే అప్పుడు తిసి కాల్చి పారేయటానికి"

"చూశారా ఇన్‌స్పెక్టర్ రాజూ! నా బిడ్డను బలవంతంగా ఎత్తుకొచ్చింది కాక ఇంకా ఎలా పేలుతున్నాడో"

బయట జరిగే ఈ గలభాకు శిల్ప-కళ్యాణ్‌లు ఇద్దరూ బయటికి వచ్చారు ఇద్దరూ పసుపు బట్టల్లో అందంగా 'మేడ్ ఫర్ ఈచ్ అదర్' అన్నట్లుగా వున్నారు

"ఏమిటి ఇన్‌స్పెక్టర్-ఏం జరిగింది?" ప్రశ్నించాడు కళ్యాణ్

"మిస్టర్ కళ్యాణ్! సార్వభౌమారావుగారు మాకు కంప్లయింటు ఇచ్చారు. మీరు మీ నాన్నగారు కలిసి వారి అమ్మాయి శిల్పను బలవంతంగా ఎత్తుకెళ్లారని అందువలన మేము ఈ విషయంలో జోక్యం చేసుకోవలసి వచ్చింది".

"ఆ మాట అబద్ధం ఇనస్పెక్టర్‌గారూ! నా ఇష్టపూర్తిగా. నా అంతట నేనే కళ్యాణ్‌గారింటికి వచ్చాను నాకు ఇప్పుడు 20 ఏళ్ళు. నేను మేజర్ని నా ఇష్టం వున్న వ్యక్తిని వివాహం చేసుకునే హక్కు. అధికారం నాకుంది నా వయసు విషయం. కాలేజీ రిజిష్టరులో వున్న నా పుట్టిన తేదిని మీరు వెరిఫై చేసుకోవచ్చు నా దగ్గర సర్టిఫికేటు కూడా ఉందనుకోండి కాబట్టి మా నాన్నగారు చేసే ఈ అభియోగము నిరాధారం" శిల్ప జోక్యం చేసుకుని ధైర్యంగా అన్నీ వివరంగా చెప్పింది

"అమ్మా-శిల్పా! ఏమిటిది? తల్లిలేని నిన్ను తల్లిని తండ్రిని నేనే అయి ఈ గుండెలపై పెంచినందుకు నీవు నాకు ఇచ్చే బహుమానం ఇదేనా అమ్మా'!

"నాన్నా! నన్ను క్షమించండి. నేనింతకంటే ప్రస్తుతానికి ఎక్కువేమీ చెప్పలేను"

"రావుగారూ! ఈ పరిస్థితిలో నేనేం చేయలేను- ఐయామ్ సారీ! మిష్టర్ కళ్యాణ్. మీరూ శిల్పా ఒకసారి స్టేషనుకు వచ్చి స్టేటుమెంటు ఇచ్చివెళ్ళండి- రావుగారూ! ఇక నేను విశ్రాంతి తీసుకుంటాను వస్తానండి" ఇన్‌స్పెక్టర్ రాజు వెళ్ళిపోయాడు.

ఆ వెనకనే సార్వభౌమారావుగారూ వెళ్ళారు బుసకొడుతూ.

* * *

కొత్తలో కళ్యాణ్ ప్రేమలో అనురాగంలో శిల్ప తన్మయత్వంతో మర్చిపోయింది కొంతకాలం. కాని–రోజులు గడుస్తున్నకొద్దీ ఆ వాతావరణంలో పూర్తిగా ఇమడలేకపోయింది. కళ్యాణ్ కుటుంబ సభ్యులందరూ ఎంతో ఆప్యాయంగా చూసుకుంటున్నా, ఆమె ఏదో వెలితిగా ఫీలవసాగింది. పాత హోదా, రాజసం అప్పుడప్పుడు ఆమెను వెక్కిరిస్తున్నట్లు అనిపించేది. ఫలితంగా ప్రేమగా దగ్గరకు వచ్చే కళ్యాణ్ పై చికాకుపడేది. కారణం లేకపోయినా ఇంట్లోవాళ్ళపై విరుచుకపడేది. మార్పుచెందుతున్న ఈ వాతావరణం ఇంట్లో వాళ్ళను కొంచం కలవరపరిచింది. ఈ రెంటి మధ్య కళ్యాణ్ బాగా నలిగిపోయాడు. ఏదైనా మాట రాగానే 'నీకోసం అంతటి రాజరికాన్ని, సంపదను వదులుకొని వచ్చాను. మరి నాకోసం నీవేం చేశావ్?' అని దెప్పిపొడిచేది శిల్ప. కళ్యాణ్ మనసు గాయపడింది.

"శిల్పా డియర్. మీ శ్రీవారికి కొంచం కాఫీ సమర్పించుకుంటారా?" కళ్యాణ్ ఆఫీసునుండి వస్తూనే, చిలిపిగా అడిగాడు భార్యను.

"ఆం నా ప్రాణానికి అదొక్కటే తక్కువ" పుల్లవిరుపుగా, అసహనంగా అంది శిల్ప.


"ఉదయం అనగా వెళ్ళి, అలసిపోయి ఇంటికి వచ్చిన భర్తతో ఇలాగేనా మాట్లాడటం?"

"ఇంతకంటే మంచిగా మాట్లాడటం నాకు చేతకాదు–ఏం చేయను మరి?"

"ఎంత మారిపోయావు శిల్పా? ఆ అనురాగం, ఆప్యాయత, ప్రేమ ఏమైపోయాయి? ప్రతి విషయానికీ ఈ అసహనం, పుల్లవిరుపుతనం ఎందుకు ప్రదర్శిస్తున్నావు?"

పై సంఘటన శిల్పలో రగిలే అసహనానికి ఒక ఉదాహరణమాత్రమే! ఇలాటి చిన్నచిన్న విషయాలకు తగాదాలు, రెట్టించుకోవటం ఎక్కువయ్యాయి. ఓ రోజు చిలికిచిలికి గాలివాన తుఫానుగా మారింది ఫలితం–

"నేను తీసుకున్న నిర్ణయం తప్పేమోనని ఇప్పుడు పశ్చాత్తాపపడుతున్నాను. ఇంక ఒక్క



క్షణం కూడా నేను ఈ యింట్లో ఉండలేను. కాలు కింద పెడితే కందిపోతానని, కంటికి రెప్పలా పెంచిన మా నాన్న ఇష్టానికి వ్యతిరేకంగా నేను తీసుకున్న ఈ నిర్ణయం ఒక పెద్ద తప్పని తెలిసిపోయింది. నేను వెళ్ళిపోతున్నాను. మా నాన్న దగ్గరికి వెళ్ళిపోతున్నాను" అంది ఆవేశంగా శిల్ప.

"నీవు ఆల్‌రెడీ ఒక నిర్ణయం తీసుకున్నాక ఇక నిన్ను ఆపటం నాకిష్టంలేదు. కానీ ఒక్క విషయం గుర్తుంచుకో శిల్పా–ఏ రోజైనాసరే నిన్ను నీవు తెలుసుకుని రాదలుచుకుంటే. నీకోసం ఈ తలుపులెప్పుడూ తెరిసే ఉంటాయి. నీ ఆవేశం తగ్గాక మళ్ళీ ఒకసారి ఆలోచించుకో!"

సామాను సర్దుకుని శిల్ప తండ్రిదగ్గరకు వెళ్ళిపోయింది.

* * *

"నమస్కారమండీ!"

"ఆం ఏం నాయనా ఇలా వచ్చావు?" అన్నాడు

వ్యంగ్యంగా సార్వభౌమారావుగారు

"శిల్పతో మాట్లాడిపోదామని- వస్తానంటే తీసుకెళదామని"

"ఎక్కడికి నాయనా తీసుకవెళ్ళేది-ఆ బందెల దొడ్డికా?"

"సార్వభౌమారావుగారూ! మీరు పెద్దవారు. అలా మాట్లాడటం మీ పెద్దతనానికి తగదు"

"చాలు చాల్లేవయ్యా! నా పెద్దమనిషితనం గురించి మాట్లాడే అర్హతకూడా ఉందా నీకు. నాకు తెలియకుండా, నా ఆస్తికోసం అమాయకమైన నా బిడ్డకు గాలంవేసి మోసంచేశావు పెళ్ళిపేరుతో ఆ బందెలదొడ్లో ఉంచి నా బిడ్డకు నరకం చవిచూపించావు. ఎంత కష్టం అనుభవించందే శిల్ప అలా పారిపోయివస్తుంది"

"చూడండి రావుగారూ! నాకు ఆనాడేకాదు ఈనాడూ, ఏనాడూ కూడా మీ ఆస్తి అవసరం లేదు. నేను శిల్పను శిల్పగానే ప్రేమించాను. అలాగే కోరుకున్నాను పెళ్ళి చేసుకున్నాను. శిల్పను ఎవ్వరూ ఏ విధంగానూ కష్టపెట్టలేదు. శిల్ప కష్టపడిందని మీకు ఎవరు చెప్పారు? అయినా మీతో నాకు వాదనేమిటి? దయచేసి శిల్పను పిలవండి-నేను మాట్లాడాలి"

"ఇంకా ఏమిటయ్యా మాట్లాడేది? శిల్ప ఇంట్లో లేదు ఒకవేళ వున్నా మాట్లాడే అర్హత నీవు కోల్పోయావు ఇక నీవు వెళ్ళవచ్చు"

"మీలాటివాళ్ళతో మాట్లాడేకంటే వెళ్ళడమే ఉత్తమం" కళ్యాణ్ విసురుగా లేచి వెళ్ళిపోయాడు.

* * *

"డాడీ...డాడీ!" అంటూ పిలుస్తూనే ప్రవేశించింది ఇంట్లోకి శిల్ప

డ్రాయింగ్ రూంలో లేరు. డైనింగ్ హాల్లోనూ లేరు ఈ టైంలో బెడ్‌రూంలో ఏం చేస్తున్నారు చెప్మా అనుకుంటూ. బెడ్‌రూంలోకి తొంగి చూసింది. అంతే-కెవ్వున కేక వేసింది.

సార్వభౌమారావుగారు మంచంపై పడుకుని వున్నారు ఛాతీమీద కత్తి పిడివరకు దిగివుంది. రక్తం అంతా కారి బెడ్‌పై అత్యంత జుగుప్సాకరంగా, భయానకంగా ఉంది రావుగారు కళ్ళు పెద్దగా తెరిచి ఆశ్చర్యంగా చూస్తున్నట్లున్నాయి

ఫోను చేయగానే డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రాజు తన పరివారంతో రంగప్రవేశం చేశాడు ఫొరెన్సిక్ శాఖ, డాక్టరూ ఎవరి పనులు వారు చకచకా చేసుకుపోతున్నారు హత్యాయుధంపై వేలిముద్రలు మిగలకుండా జాగ్రత్తపడ్డాడు హంతకుడు ఇన్‌స్పెక్టర్ రాజు హత్యాప్రదేశాన్ని అతి సూక్ష్మంగా పరిశీలించాడు ఉపయోగపడే విషయాలన్నీ జాగ్రత్తగా నోట్ చేసుకున్నాడు తెరిచివున్న రావుగారి కళ్ళల్లో కనిపించే ఆశ్చర్యం, చనిపోతూ ఆయన అందించిన ఆఖరు సందేశంలా ఉంది ఇది ఎవరో ఆయనకు బాగా పరిచయం ఉన్న వ్యక్తి చేసిన పనే! అదీ-ఆ వ్యక్తినుండి ఇలాటి పని రావుగారు ఊహించి ఉండడు అదే ఆయన చూపిన ఆశ్చర్యానికి అర్థం అయి ఉండాలి

శిల్ప బాగా ఏడ్చినట్లుంది కళ్ళు ఉబ్బి, మొఖం బాగా వాడిపోయి వుంది. రాజు నెమ్మదిగా ఆమెను అనునయించాడు.

"శిల్పగారూ! ఈ పరిస్థితిలో మిమ్ములను ఇంకా బాధించటం నాకు ఇష్టంలేదు కాని- మీ నాన్నను ఇంత దారుణంగా హత్యచేసిన వ్యక్తిని వెంటనే పట్టుకోవాలంటే, మిమ్మల్ని ఇబ్బంది పెట్టకతప్పదు"

శిల్ప మౌనంగా వుంది.

"మీ ఇంట్లో ఎవరెవరుంటారు?"

"నేను మా నాన్నగారూ- పని మనుషులు కమల. బసవరాజు వంటవాడు నాగరాజు"

"ఈమధ్య మీనాన్నగారితో ఎవరికైనా ఘర్షణ జరిగిందీ- ఏ విషయంలో అయినా అభిప్రాయ భేదాలూ-"

"అలాటిదేమీలేదండీ నిన్న నేను లేనప్పుడు మావారు వచ్చారుట నా విషయంలో మా నాన్నగారూ, కళ్యాణ్ ఘర్షణపడ్డారుట మావారు విసురుగా లేచి వెళ్ళారుట - కోదండంగారు చెప్పారు సంగతి అయినా అదంతగా పట్టించుకోవాల్సిన విషయం కాదనుకోండి"

"కోదండం ఎవరు?"

"మా నాన్నగారి సెక్రటరీ. మా ఆస్తి వ్యవహారాలన్నీ చాలావరకు ఆయనే చూస్తుంటారు నా చిన్నప్పటి నుండి మా ఇంట్లోనే పనిచేస్తున్నారు"

"ఆయన ఎలాటివారు? ఎక్కడుంటారు?"

"చాలా మంచివారు నమ్మకంగా ఎంతో కాలం నుంచి పని చేస్తున్నారు నారాయణగూడా వెంకటేశ్ టాకీసు పక్క సందులో ఉంటారు. ఆ సందులో ఎవర్నడిగినా చెబుతారు"

"మీ నాన్నగారికి ఎవరైనా శత్రువులు ఉన్నారా? లేక మీ ఆస్తి వ్యవహారాలలో ఏవైనా తగాదాలు వున్నాయా?"

"అలాటివేవీ లేవండీ"

"మీరు ఈ విషయంలో ఇంకా ఏమైనా ఉపయోగపడే సమాచారం చెప్పగలరా?"

"ఏమీలేదండీ"

"సరే. ఇంక మీరు వెళ్ళవచ్చు పోస్టుమార్టం కాగానే మీ నాన్నగారి బాడీ అప్పగిస్తాను- ఇంకో చిన్న విషయం—అది మీ వ్యక్తిగతమైందనుకోండి మిస్- మీ భర్త ఇప్పుడు కలిసివుండటం లేదా? మీకు అభ్యంతరం లేకపోతే వివరాలు చెప్పండి"

శిల్ప కొద్దిసేపు ఆలోచించి. కళ్యాణ్‌తో పెళ్ళి తరువాత జరిగిందంతా, తను ఆ ఇల్లు విడిచి వచ్చేసినంతవరకూ వివరంగా చెప్పింది.

"ఓ అలాగా. పెద్దరికపు దర్పం ఉందన్న మాట




### వదులుకుని

"నీకోసం అన్నీ వదులుకుని రావడానికి సిద్ధంగా వున్నాను రఘూ..." అంది రాధ.

"వచ్చెయ్, కానీ ఆ డబ్బు, నగలూ వున్న సూట్‌కేస్ తీసుకురావడం మాత్రం మరిచిపోకు..." అన్నాడు రఘు.

—నగేష్ (విజయనగరం)

తెలుగులో వార్తలు-



ఆయామ్ సారీ అదంతా మళ్ళీ మీకు గుర్తుకుతెచ్చి బాధించాను. అందుకే మిష్టర్ కళ్యాణ్‌కూ మీ నాన్నగారికి ఘర్షణ జరిగిందన్నమాట"

"అవునండీ! కోదండంగారు చెప్పారు వారికీ నాన్నగారికీ బాగా ఘర్షణ జరిగిందట"

తరువాత నౌకర్లు నిమల, బసవరాజులను వంటవాడ్ని నా పర్సనూ వివరంగా విచారించాడు. వార్ని అనుమానించవలసిన విషయం ఏమీ కని పించలేదు.

*　　*　　*

ఇన్‌స్పెక్టర్ రాజు ఈకేసును ఏకోణం నుండి పరిశోధించినా ఆ తోవ కళ్యాణ్ వద్దకే దారి తీస్తూంది ఆ అవకాశం అతనికే ఎక్కువగా కని పిస్తూంది. చివరకు ఈ కేసు పరిశోధన నిమిత్తమై కళ్యాణ్ అదుపులోకి తీసుకోబడ్డాడు రమణయ్య పరుగు పరుగున వెళ్ళి శిల్పతో ఈ విషయం చెప్పాడు

"అమ్మా! వాడు అలాటి పని చేయలేదమ్మా. ఈ హత్యతో కళ్యాణ్‌కు ఎలాంటి సంబంధంలేదు నీవు ఫోను చేసి వెంటనే వాడిని విడిచిపెట్టమని చెప్పమ్మా కుటుంబంలో చిన్న చిన్న కలహాలను మనసులో ఉంచుకుని ఇంత నిర్దయగా మారకు తల్లీ ఎంతయినా అతను నీ భర్త ఎంతో ఆవేదనగా కోడలితో చెప్పుకున్నాడు రమణయ్య

"క్షమించండి మామగారూ! ఈ విషయంలో నేను ఏవిధమైన జోక్యం చేసుకోను. నా తండ్రిని చంపిన హంతకుడెవరో తెలిసితీరాలి"

"అంతేనా తల్లీ"

"నానిర్ణయం మారదు మామగారూ"

*　　*　　*

రాత్రి తొమ్మిది గంటలయింది.

ఇన్‌స్పెక్టర్ రాజు నారాయణగూడా వెంకటేశ్ టాకీసు సందుమొగదల జీపుదిగాడు నెమ్మదిగా నడుచుకుంటూ వెళ్తూ, కోదండం ఇంటిగురించి వాకబుచేశాడు నెమ్మదిగా గేటు తీసుకుని లోపలికి ప్రవేశించాడు లోననుండి ఏవో మాటలు వినిపిస్తుంటే, తలుపు పక్కగా నిలబడ్డాడు రాజు

"అమ్మా! నీ ఆత్మశాంతించేలా చేశాను ఆనాడు నేను చేసిన వాగ్దానం చెల్లించుకున్నానమ్మా. నీవు ఆనాడు ఎంత ఘోషించావో, అంతకంటేఎక్కువ ఘోషించేలా చేసి మరీ అంతం చేశాను"

—ఇంకా ఏదో గొణుగుతున్నాడు-వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు

రాజు ఒక్కసారిగా లోన్నప్రవేశించాడు.

ఇన్‌స్పెక్టరును అకస్మాత్తుగాచూసి ఉలిక్కిపడ్డాడు. కలవరపాటును అణుచుకోలేకపోయాడు కోదండం ఒక అమ్మాయి ఫొటోముందు నిలబడి ఉన్నాడు. ఫోటోలో అమ్మాయి అందంగా, కుందనపు బొమ్మలావుంది. సుమారు ఇరువై ఏండ్ల వయసు ఉంటుంది ఫొటోకి దండేసివుంది.

"సార్..." ఏమీ మాట్లాలేకపోయాడు కోదండం.

"చూడండి కోదండంగారూ! నేనంతా విన్నాను సార్వభౌమారావుగారి హత్యకేసులో కళ్యాణ్‌ని అరెస్టు చేశాం ఒక అమాయకుడు వేధించబడటం చేయని తప్పుకు శిక్షింపబడటం మీకు మాత్రం సమ్మతమా? కళ్యాణ్ అమాయకుడని వాకంటే బాగా మీకే తెలుసు. ఇప్పటికైనా మీరు నిజం చెప్పండి కళ్యాణ్, సార్వభౌమారావుగారితో ఘర్షణపడ్డాడని మీరు పదే పదే శిల్పతో నొక్కి చెబుతున్నప్పుడే నేను అనుమానించాను. మీరు ఎందుకో కేసును వేరే తోవకు మళ్ళించాలని చూస్తున్నారని" రాజు ఎన్నో విధాల నచ్చ చెప్పాడు

కొదండం ఒకసారిగా భోరున ఏడ్చాడు

రాజు కొద్దిసేపు నిశ్శబ్దంగా ఉన్నాడు



## చిప్స్

లత, సీత సినిమా కెళ్ళారు.

"ఏయ్! నా ప్రక్కన కూర్చున్న వాడు చిప్స్ తింటున్నాడే..." అంది లత

"తిననీ...నీకేమయింది? అంది సీత.


నా పేకెట్‌లో చిప్స్ తల్లీ అంది లత.

-జి విజయకుమార్ సికింద్రాబాద్)

"చెప్తాను సార్ అంతా చెబుతాను ఈఫోటోలో అమ్మాయేసార్ సుజాత- నాచెల్లెలు చిన్నప్పుడు మా తల్లిదండ్రులు చనిపోతే, నాచేతులమీదుగా, అల్లారుముద్దుగా పెంచి పెదచేశాను పెండ్లిచేసి, ఒక అయ్య చేతిలోపెట్టి నా బరువు బాధ్యత తీర్చుకోవాలని ప్రయత్నాలు చేశాను నాకొరకు రావుగారింటికి వస్తుండేది. కాని—రావుగారి కన్ను నా చెల్లెలిపై పడిందని నేనేనాడూ ఊహించలేదు.

ఒరోజు నేనింటికి వచ్చేసరికే ఘోరం జరిగి పోయింది నా చెల్లెలు శోకసముద్రంలో మునిగి వుంది. నా చెల్లెలి శీలాన్ని ఆ సార్వభౌమారావు బలి తీసుకున్నాడు. 'మీ బిడ్డలాంటి దాన్ని నన్నేం చేయకండని' కాళ్ళావేళ్ళా పడి ప్రాధేయపడినా. నిర్దాక్షిణ్యంగా నా చెల్లెలి లేత జీవితాన్ని ఆహుతి చేశాడు. జరిగిన ఘోరానికి ఆ చిన్ని హృదయం తట్టుకోలేక తల్లడిల్లిపోయింది. నేనేమని సముదాయించను నా చెల్లెలిని! కాని నేనూహించని విధంగా తెల్లవారి నా సుజాత ఆత్మహత్య చేసుకుంది ఇరవై సంవత్సరాలుగా అపురూపంగా పెంచిన మొక్క కూకటి వేళ్ళతో సహా కూలి పోయింది. ఆనాడే నా చెల్లెలు శవంపై ప్రమాణం చేశాను సార్వభౌమారావును అంతం చేస్తానని అతని కుటుంబాన్ని సర్వనాశనం చేస్తానని. ఆ రోజునుండి అవకాశం కోసం ఎదురుచూస్తున్నాను రావుగారి కూతురి కాపురం కూలిపోయింది. భర్తను విడిచిపెట్టి పుట్టింటికి చేరింది ఆ రోజు ఎంత సంతోషించానో నా చెల్లెలి ఉసురు కొట్టిందనిపించింది ఆ రోజు కళ్యాణ్ వచ్చి రావుగారితో ఘర్షణపడి విసురుగా వెళ్ళిపోగానే నా పథకానికి ప్రాణం వచ్చింది రావుగార్ని అంతం చేశాను ఆయన వూహించని విధంగా నాకు జరిగిన అన్యాయం తెలియజేసి మరీ చంపాను ఏ విధమైన సాక్ష్యాధారాలు లేకుండా జాగ్రత్తపడ్డాను. చక్కగా కేసును కళ్యాణ్‌వైపు మళ్ళించాను

అదృష్టం-



ఇప్పుడు నా చెల్లెలి ఆత్మ శాంతిస్తుంది తప్పక శాంతిస్తుంది నేను చేసిన దానికి కొంచం కూడా పశ్చాత్తాపపడటం లేదు

కాని–

నేను చేసిన నేరానికి ఒక అమాయకుడు బలి కావటం ఎందుకో నాకు సమ్మతంగాలేదు అప్పటి నుండి నా హృదయంలో ముల్లులా గుచ్చుకుంటూంది ఇప్పుడు మీకీవిషయం అంతా చెప్పిన తరువాత నా మనసు తేలికపడింద. పదండిసార్ ఇపుడు నాకే శిక్షపడ్డాపర్వాలేదు. సంతోషంగా అనుభవిసాను "

* * *

"కళ్యాణ్ ! నన్ను క్షమించు నేను తొందర పడ్డాను నీవు హృదయపూర్వకంగా మన్నించిన వాడే నాకు మనశ్శాంతి" కన్నీళ్ళతో శిల్పగువ్వలా ఒదిగిపోయింది కళ్యాణ్ కౌగిట్లో.

"భార్యాభర్తలమధ్య ఈ క్షమించటాలేమిటి ? నీవు నన్ను అర్ధంచేసుకుని, మళ్ళీ మంచి మనసుతో తిరిగివచ్చావు అదేచాలు" శిల్ప తల నిమురుతూ అన్నాడు కళ్యాణ్

"మామయ్యా! ఆనాటి నా ప్రవర్తనకు నిజంగా సిగ్గుపడుతున్నాను. మీ కూతుర్నే అనుకుని, నన్ను క్షమించి ఆదరించండి" శిల్ప రమణయ్య గారి పాదాలంటింది.

"అదేంలేదులే అమ్మా! అనాడు నీవు ఫోను చేసి కళ్యాణ్ విడిపించకపోవటమే మంచిదయింది.

ఇన్‌స్పెక్టరుగారు ఎంతో సమర్ధవంతంగా పరిశోధించి, అసలు హంతకుడిని పట్టుకుని నా కొడుకు నిర్దోషిత్వాన్ని నిరూపించారు అపవాదు తొలిగించారు అంతా మన మంచికే జరిగింది" అన్నారు.

ఇన్‌స్పెక్టర్ విజయగర్వంతో అందరిదగ్గరా సెలవు తీసుకున్నాడు.

(ఇటీవల జరిగిన ఒక యదార్ధ సంఘటన ఆధారంగా)



గుర్రం

సైకియాట్రిస్ట్ దగ్గరకెళ్ళింది శైలజ.

"డాక్టర్ ! మా వారు తానొక గుర్రాన్నను కుంటున్నారు నాకు చాలా ఓదారంగా వుంది" అంది

"నేను క్యూర్ చేస్తాగాని. ఫీజు ఎక్కువవు తుంది" అన్నాడు సైకియాట్రిస్ట్

"డబ్బు విషయంలో నునుకాడను ఇప్పటికే మా వారు రేసుల్లో పరిగెత్తి లక్షలు సంపాదించారు" అంది శైలజ.

"అయితే ఆయన్ని". అలాగే వుంచనివ్వడం మంచిదేమో !" అన్నాడు సైకియాట్రిస్ట్

–ఎమ్. రజనీకుమారి (హైదరాబాద్)


# మీ కేశ సౌందర్యాభివృద్ధికి కొబ్బరినూనె కంటె అతి ఉత్తమమైనదేది?

# కేశవర్ధినిని

చేర్చిన కొబ్బరినూనె

OBM 6119/TG




ఔను! మీరు ప్రతి నిత్యమూ తలకు రాసుకుంటూన్న కొబ్బరినూనెలో కొన్ని చుక్కలు కేశవర్ధినిని కలపండి. తల చర్మానికి అంటేటట్టుగా తలకు రాసుకోండి.

ఇదే అందంగా తల వెంట్రుకలు పెరగడానికి సాంప్రదాయిక రహస్యము–కేశవర్ధిని. వెంటనే ఒక బాటిల్ కేశవర్ధినిని కొని వాడండి




కేశవర్ధిని ప్రోడక్ట్స్ (మద్రాసు)
మద్రాసు-600 092